మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :298 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 29-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

తెలంగాణలో అటెండర్ నుంచి ఐఏఎస్‌ల వరకు 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఓవైపు నిరుద్యోగులకు గ్రూప్1 నుంచి గ్రూప్4 వరకు ఉద్యోగ అవకాశాలు రానుండగా.. మరోవైపు సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కనున్నాయి.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6,729 మంది ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రభావం అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ అధికారుల వరకు ఉండనుంది. ముఖ్యంగా మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, కన్సల్టెంట్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ట్రాన్స్కో, జెన్‌కో డైరెక్టర్లు ఈ జాబితాలో ఉన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా తొలగింపు ప్రక్రియ పూర్తి కావాలని.. అవసరమైతే కొత్త నోటిఫికేషన్ జారీ చేసి మళ్లీ నియామకాల అవకాశాన్ని పరిశీలించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొంది. ఈ ఉత్తర్వులు అందిన వెంటనే మున్సిపల్ శాఖ 177 మంది ఉద్యోగులను వెంటనే తొలగించింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్ వర్క్స్, మెట్రో రైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీఏ విభాగాలలోని ఉద్యోగులను కూడా తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు వంటి అనేక స్థాయిల్లో ఉన్న ఉద్యోగులపై ప్రభావం చూపనుంది. తెలంగాణ ప్రభుత్వం ఇతర శాఖల్లో కూడా తొలగింపుల చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మంచిదే.. పవన్ కల్యాణ్ ప్రశంసలు



అమరావతి: కోనోకార్పస్ చెట్ల నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మానవాళికి ముప్పు తెచ్చే కోనోకార్పస్ చెట్ల పెంపకం నిషేధం అవసరమని చెప్పారు. చాలాకాలం ప్రయత్నం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్టుకు సంబంధించి ముప్పును గమనించి అసెంబ్లీ హాల్లో చర్చించడం అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు.తెలంగాణ స్పీకర్ వెంటనే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లను త్వరితగతిన నిర్మూలించే విధంగా చర్యలకు ఆదేశించడం అభినందనీయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసన వ్యవస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ వ్యవస్థకు ఈ మొక్కలు అనుగుణంగా లేనందున, స్వదేశీ చెట్లకు బదులుగా వీటిని నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. కోనోకార్పస్ చెట్లు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. ఇవి శ్వాసకోశ సమస్యలు, అలర్జీలకు కారణమవుతాయన్నారు. పాకిస్తాన్‌లోని కరాచీలో ఈ చెట్ల వల్ల ఆస్థమా రోగుల సంఖ్య పెరిగినట్లు పరిశోధనలు వెల్లడించాయని చెప్పారు. కరాచీ యూనివర్సిటీ అధ్యయనాల ప్రకారం ఈ చెట్ల వల్ల గాలి నాణ్యత దెబ్బతిని, ఆస్థమా కేసులు పెరిగాయని నిర్ధారించారు. ఈ అనుభవాల ఆధారంగా కొన్ని దేశాలు వీటి పెంపకాన్ని నిషేధించాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని చాలామంది లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇవాళ(శుక్రవారం) సెక్రటేరియట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లుండి 30వ తేదీన ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రాబోతుందని ఉద్ఘాటించారు. దొడ్డు బియ్యం కావడంతో డీలర్ల నుంచి బ్లాక్‌లో అక్కడక్కడా అమ్ముకోవడం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.హుజూర్ నగర్ నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో 85

2లో

## మంత్రి సీతక్క కీలక ఆదేశాలు



హైదరాబాద్: వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి

2లో

## సంగారెడ్డిలో ఘోరం..

సంగారెడ్డి, మార్చి 28: ఏ కష్టం వచ్చిందో ఓ తల్లి సొంత బిడ్డలకు తన చేతులతోనే విషం తినిపించింది. అనంతరం తానూ తిని ఆత్మహత్య చేసుకుందామని భావించింది. కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు తల్లి ప్రాణాలతో బయటపడింది గానీ.. కన్న బిడ్డలు ముగ్గురూ విషానికి బలైయ్యారు. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం నెలకొంది. వివరాల్లోకెళ్తే..సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటున్న రజిత అనే మహిళకు భర్త చెన్నయ్య, స్కూల్‌కు వెళ్లే ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే ఏం జరిగిందో తెలియదుగానీ రంజిత తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి.. అనంతరం తానూ సేవించింది. దీంతో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోగా, తల్లి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ముగ్గురు పిల్లల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాణాలు కోల్పోయిన పిల్లలను సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)గా గుర్తించారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రజిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అసలేం జరిగిందంటే..





## ఓరుగల్లు ప్రజల్ని వణికిస్తున్న ట్యాటూ గ్యాంగ్..

టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా.. కొత్త కొత్త సైబర్ నేరాలు ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్నా.. ఓ విషయంలో మాత్రం మార్పు రావటం లేదు. అదే.. దొంగల గ్యాంగుల్లో.. నిన్న మొన్నటి వరకు చెడ్డీగ్యాంగ్, పార్థుగ్యాంగ్ తెలుగు రాష్ట్రాల్లో హల్‌చల్ చేశాయి. పలు నగరాల్లో దొంగతనాలకు పాల్పడ్డాయి. వీరి కారణంగా జనం రాత్రిళ్లు నిద్రలేకుండా అల్లాడిపోయారు. తర్వాత

2లో

## రిజర్వేషన్ల పేరిట ప్రజలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్



ఢిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలు వచ్చినా అత్యధిక స్థానాల్లో తాము గెలుస్తామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. 37 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలకు అధ్యకుల ఎంపిక జరిగిందని అన్నారు. సగం మేర రాష్ట్రాల అధ్యక్షుల జాతీయ అధ్యక్షుడి ప్రకటన జరుగుతుందని చెప్పారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీ వేదికగా బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 37 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలకు మాత్రమే అధ్యక్షుడి ప్రకటన జరిగిందని గుర్తుచేశారు. కుంభమేళా, ఢిల్లీ ఎన్నికలు, పార్లమెంట్ సమావేశాలు నడుస్తున్నాయి.. కాబట్టే తెలంగాణ అధ్యక్షుడి

2లో

# రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..

విద్యుత్ శాఖలో మరికొందరు డైరెక్టర్లను తొలగించే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖలో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగుల తొలగింపు జరిగింది. పోలీసు శాఖలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలోనే తొలగింపులు జరిగాయి. రెవెన్యూ, దేవదాయ, ఆర్అండ్‌బీ, విద్యాశాఖ, బీసీ సంక్షేమం, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు వంటి కీలక విభాగాల్లో మరిన్ని మార్పులు ఉండవచ్చు.

ప్రభుత్వ చర్యతో ఉద్యోగ నియామకాల కోసం ఆరు వేలకుపైగా కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం గ్రూప్ వన్ నుంచి గ్రూప్ ఫోర్ వరకు కొత్త నోటిఫికేషన్లపై చర్చ జరుగుతోంది. కాంట్రాక్టుపై కొనసాగుతున్న కారణంగా పదోన్నతులు ఆలస్యమయ్యాయని ఉద్యోగ సంఘాల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా ఉత్తర్వులతో ఉద్యోగులకు పదోన్నతుల అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రభుత్వం పదవీ విరమణ అనంతరం కాంట్రాక్టుపై కొనసాగుతున్న 6729 మంది ఉద్యోగులను తొలగించినప్పటికీ అత్యవసరంగా 100 మందికి మాత్రమే తిరిగి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మెట్రో రైల్ ప్రాజెక్ట్‌కు ఎన్వీఎస్ రెడ్డికి తిరిగి అవకాశం ఇవ్వచ్చని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గనుంది. కాంట్రాక్టు ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. పదోన్నతులు నిలిచిపోవడంపై ఉద్యోగుల నుంచి వచ్చిన అసంతృప్తిని తొలగించేందుకు వీలయ్యే అవకాశం కూడా ఉంది. మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులను ఒక్కసారిగా తొలగించడంపై ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. మొత్తానికి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం అటు ఉద్యోగ నియామకాలపై ఇటు రాజకీయ పరిణామాలపై దీర్ఘకాలంలో ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

## రిజర్వేషన్ల పేరిట ప్రజలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

ఎంపిక ఆలస్యం అవుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని అన్నారు. అనుభవంతో సహా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. అనుభవంతో సహా అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని అధ్యక్ష ప్రకటన ఉంటుందని చెప్పారు. ఏప్రిల్‌లోగా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడికి కొత్త, పాత అంటూ ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణ అధ్యక్ష ఎన్నికపై సంస్థాగతంగా చర్చ జరుగుతుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు, లోక్‌సభ సమావేశాలు రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేస్తున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా విభజన రాజకీయాలకు కాంగ్రెస్ తెరదీస్తుందని విమర్శించారు. కర్ణాటకలో మతపరమైన రిజర్వేషన్‌లకు తెరలేపారని మండిపడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ముస్లింలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. కుల, మత, ప్రాంతీయ, విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు.ముస్లింల ఓట్ల కోసం విభజన రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. బీసీలకు మొండిచేయి చూపుతూ వారిని 46 శాతానికి తగ్గించి ముస్లింలను 10 శాతం బీసీల్లో చేర్చారని చెప్పారు. గ్యారెంటీలు , 420 హామీల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి రిజర్వేషన్ల అంశం తెరమీదకి తెచ్చారని ధ్వజమెత్తారు. దేశానికి రోల్ మోడల్, రోడ్ మ్యాప్ అన్నారని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడమేనా కాంగ్రెస్ రోడ్ మ్యాప్, రోల్ మోడలా అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. బీసీలు చైతన్యం అవుతున్నారని.. ప్రభుత్వ వ్యతిరేకతను పక్కదోవ పట్టించడానికి డీలిమిటేషన్ అంశాన్ని తెరమీదికి తెచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. ప్రతి పక్షాలు డీలిమిటేషన్‌ను ఆలస్యం చేయాలని చూస్తున్నాయని చెప్పారు. తమిళనాడు సీఎం స్టాలిన్, డీలిమిటేషన్‌ను కూడబలుక్కుని కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతలు మద్దతునిస్తున్నారని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగైందని చెప్పారు. రుణమాఫీ, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలు లేవనెత్తకుండా బీఆర్ఎస్ వ్యక్తిగత ధూషణలకు దిగిందని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టి పాలన అందించే పరిస్థితికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

## ఫామ్ బీజ్ ప్రైమరీ స్కూల్ మూడవ బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాలలు మాత్రమే నని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ రాజేందర్ రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫామ్ బీజ్ ప్రైమరీ స్కూల్ మూడవ బ్రాంచ్ ని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది పాఠశాలలు మాత్రమే అని వాళ్ళ బంగారు భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు పాటుపడాలని, భవిష్యత్తులో ఈ స్కూలు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల మహిళలు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



తనంతరం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు నిర్మాణంలో ప్రైమరీ స్కూల్ లు ఎంతో దోహదపడతాయని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు మొదటి గురువు అయితే, విద్యను బోధించేవారు రెండవ గురువని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అశోక్,వేణు, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, ప్రిన్సిపాల్ షనిలా అడ్రిన్ అకడమిక్ ఇంచార్జి శ్రద్ధ సింగ్, సీనియర్ నాయకులు భాస్కర్ రావు, రోహన్, శైలేందర్ రెడ్డి, కార్యకర్తలు,స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ టెంట్ హౌస్ ను ప్రారంభించిన ......కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ క్రాంతివనం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "ఏఎస్ టెంట్ హౌస్,ఈవెంట్ ఆర్గనైజర్స్" ను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ లను శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు విషయంలో వినియోగదరులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షైక్ అఖిల్ పటేల్, అదిల్ పటేల్, జమీల్ పటేల్, మహమ్మద్ ఖదీర్, ఇర్ఫాన్ పటేల్, ఫర్హాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన

శాతం జనాభాకు సన్నబియ్యం అందబోతోందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవడానికి వీలుగా డ్రా సిస్టం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నామని తెలిపారు. కొత్తగా ఫిజికల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కార్డు ఉన్నా లేకున్నా లబ్ధిదారుల లిస్ట్‌లో ఉంటే సన్న బియ్యం ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు నాటికి 89 లక్షల 73వేల 708 కార్డులు ఉండేవని... గత పదేళ్లలో 49వేల 479 కొత్త కార్డులు ఇచ్చారని గుర్తుచేశారు. 90 లక్షల రేషన్ కార్డులు... 2.85 కోట్ల లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్నారని చెప్పారు. రూ. 10,665 కోట్ల నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఖర్చు చేస్తున్నాయని అన్నారు. త్వరలోనే బియ్యంతో పాటు పప్పు, ఉప్పు లాంటి వస్తువులు ఇస్తామని ప్రకటించారు. ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలని అన్నారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## సంగారెడ్డిలో ఘోరం..

గురువారం రాత్రి రంజిత తన ముగ్గురు పిల్లలకు పెరుగు అన్నం తినిపించింది. అనంతరం ఆమె కూడా అదే ఆహారాన్ని భుజించింది. భర్త చెన్నయ్యకు మాత్రం పప్పు అన్నం విడిగా పెట్టింది. పెరుగు అన్నం తిన్న ముగ్గురు పిల్లలు ఇంట్లోనే నిద్రపోయారు. భర్త చెన్నయ్య వాటర్ ట్యాంకర్ విధులకు వెళ్లి అర్ధరాత్రి 11 గంటలకు ఇంటికి తిరిగొచ్చాడు. అప్పటికే భార్య తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుంటే ఆమెను ఆస్పత్రికి తరలించాడు. నిద్రపోతున్న పిల్లలు నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ కలహాల కారణంగానే రజిత ఈ దారుణానికి పాల్పడిందా? లేదా ఎవరైనా వీరి ఆహారంలో విషం కలిపారా? అనే కోణంలో పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఓరుగల్లు ప్రజల్ని వణికిస్తున్న ట్యాటూ గ్యాంగ్..

దొంగతనాలు ఆగిపోయాయి. జనం ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ దొంగతనాలు మొదలయ్యాయి. ఓరుగల్లులో కొత్త గ్యాంగ్ అలజడి సృష్టిస్తోంది. ట్యాటూ గ్యాంగ్ ప్రస్తుతం డ్యూటీకి ఎక్కింది. పక్కా ప్లాన్ ప్రకారం భారీ దోపిడీలకు పాల్పడుతోంది. విశాలంగా ఉండే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తోంది.తాజాగా, హనుమకొండ విద్యారణ్యపురిలోని ఓ ఇంట్లో ట్యాటూ గ్యాంగ్ దొంగతనానికి పాల్పడింది. ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసం చేసి ఇంట్లోకి ప్రవేశించింది. విలువైన వస్తువులు దొంగిలించింది. సీసీటీవీ కెమెరాల్లో ట్యాటూ గ్యాంగ్ దృశ్యాలు రికార్డు అయ్యాయి. పోలీసులు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దొంగల కోసం అన్వేషిస్తున్నారు. పోలీసుల విచారణలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ట్యాటూ గ్యాంగ్ సభ్యులు మామూలు దొంగలు కాదని, అంతర్రాష్ట్ర దొంగలని తేలింది. ఇక, ఆ ట్యాటూ గ్యాంగులో మొత్తం ఆరుగురు దొంగలు ఉన్నారు. వాళ్లు ముసుగులు ధరించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. గ్యాంగ్‌లోని ప్రతీ సభ్యుడి ఎడమ చేతిపై పచ్చబొట్టు ఉంది. వారి చేతుల్లో మారణాయుధాలు సైతం ఉన్నాయి.

## రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, రైతు రుణమాఫీ, ఫసల్ బీమా యోజన అమలు, రైతు భరోసా, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు, వాగ్దానాలు చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన అన్ని హామీలు, వాగ్దానాల్లో కోతపెడుతూ రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ రైతాంగాన్ని మోసం చేసినట్టు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే దారుణంగా మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే కేవలం 25 లక్షల మందికి కూడా రుణమాఫీ చేయకుండా, 70 శాతం మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు. ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా విషయంలో కూడా మోసం చేశారన్నారు. ఎంతమంది రైతు కూలీలకు సహాయాన్ని అందించారని ప్రశ్నించారు. సన్నవడ్లకే బోనస్ ఇచ్చారన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ మార్చి 28(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్,పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (29.03.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1430 నుండి 1500 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ ఏ 1 టూ ఏ 23, ఏ 36 టు ఏ 50, సి 4 టు సి10, పల్లవి మోడల్ స్కూల్,0 డి వన్ ఫేస్ 2, సాయి హిల్స్, పి అండ్ టీ కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్, సాయిరాం నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్ ల్యాండ్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 123, విహారిక కాలనీ రోడ్ నెంబర్ 12345, కాకతీయ నగర్ కాలనీ, ధరణి కాలనీ, మధ్యాహ్నం1500 నుండి 1530 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ, పోచారం అగ్రికల్చర్ ఏరియా, ఆర్ జి కే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్, సూర్య నగర్, రేణుక ఎల్లమ్మ, మక్త విలేజ్, సాయి శ్రీ గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రెముల గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనుగుడం గ్రామపంచాయతీ, 2 బి హెచ్ కే, మధ్యాహ్నం1630 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు కాలనీ సీన్ కొర్రెల విలేజ్, చౌదర్ గూడా విలేజ్, వెంకటాపూర్ విలేజ్, బాలాజీ నగర్, సాడే తల్లి గూడా, సుప్రభాత టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రమ్మ ఎక్స్ రోడ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని తోటకూరి కొమరయ్య మూడు ఎకరాలు వరి నాటు పెట్టి మూడు బోర్లు వేశాడు ఫలితం లేకుండ పోయింది అదే గ్రామానికి చెందిన తోటకూరి శ్రీరాములు మూడు ఎకరాలు పెట్టి మూడు బోర్లు వేసి చుక్క నీరు కూడా పడలేదు ఆ రైతు దిక్కులేని స్థితిలో ఉన్నాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు ఈ సీజన్ లో పెట్టుబడి కష్టం నష్టంగా మారేలా ఉంది. పెట్టుబడి పెట్టి కష్టపడి పంటను సాగు చేస్తే చేతికి వచ్చే సమయానికి పంటలు ఎండి పోతుండడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై రైతులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలకు నీళ్లు పెట్టేందుకు రాత్రిపూట ఇంటికాడ చిన్నపిల్లలను వదిలేసి భార్య భర్తలు పొలం కాడికి పోయేది. వచ్చిరాని కరెంటుతో ఒకనాడు దొయ్య పారకపోయేది. వ్యవసాయానికి మూలధారమై న నీరు లేక సాగు చేసిన రైతులకు కన్నీరు మిగులుతుంది. చేసినా కష్టంతో పాటు పెట్టిన పెట్టుబడి కూడా వృధాగా మారుతుంది. మండల వ్యాప్తంగా సాగునీరు అందక ఎండుతున్న పొలాలను కాపాడుకునేందుకు కొందరు రైతులు టాక్టర్ ద్వారా నీటిని అందిస్తున్నారు. అలా చేసిన పూర్తిస్థాయిలో నీరందక పొలాలు ఎండిపోతున్నాయి పంట చేతికందక పోవడంతో రైతులు కోసి గేదెలకు మేపుతున్నారు. రైతుల బాధలు పట్టించుకునే రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్క పంట కూడా ఎండిపోలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇకనైనా రైతులకు పంటలు ఎండిపోకుండా తక్షణమే పంట పొలాలకు రైతులకు నీళ్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిలువేరు సాహితీ కళా పీఠం ఆధ్వర్యంలో రంగస్థలం నటనికి సన్మానం



నమస్తే హైదరాబాద్ : నల్గొండ ప్రభుత్వ బాలుర జూనియర (కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ )లో పేపర్ మూల్యాంకనం అనంతరం జరిగిన .అంతర్జాతీయ రంగస్థలం దినోత్సవం సందర్భంగా “సిలివేరు సాహితీ కళా పీఠం” వారు. పౌరాణిక రంగస్థల నటుడు అద్దంకి లక్ష్మయ్య ను ఘనంగా సన్మానించారు. మరియు మర్రి పెంటయ్యను కూడా సన్మానించారు. ఈ సభకు అధ్యక్షులుగా సిలువేరు లింగమూర్తి ఉండగా వక్తలుగా ఎస్ హరికృష్ణ ,జిల్లా నరసింహ, మురళి .హిస్టరీ నగేష్. పాల్గొన్నారు నాటక రంగం అట్టడుగున పడి ఉన్న ఈ సమయంలో నాటక రంగ కళాకారుల్ని సన్మానించడం గొప్ప విషయం అని వక్తలు కొనియాడారు .

# గచ్చిబౌలి స్టేడియంలో కరాటే చాంపియన్‌షిప్ పోటీలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి .పొన్నం ప్రభాకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ , రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ శివసేన రెడ్డి,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ గారు,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి,జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు,దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సీఎం ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయమని తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు 29 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా ఈ కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన : జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధీకారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి పార్టీ నాయకుల డిమాండ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి గారికి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడ లేదనీ ఎద్దేవా చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయిన తరువాత నీళ్ళు విడుదల చేయడం సిగ్గు చేటు అని రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలోబీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జిల్లా నాయకులుభాగాల నవీన్ రెడ్డి, పల్లె కుమార్,పులిగిల్ల ఉపేందర్,ధరావత్ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, మండల నర్సింహ చారి,నూకల నవీన్, బసవ భాస్కర్,అయిలయ్య,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ అయిన ఎంపీ రవిచంద్ర

నమస్తే హైదరాబాద్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామితో శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర పార్లమెంటులోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు.ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని,వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా,మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

## పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి సమీక్షా

నమస్తే హైదరాబాద్ : పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మంజూరైన రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.రాబోయే వేసవి దృశ్య మంచినీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.




## బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ బాయ్ కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చైర్మన్ పరుపాటి ఆర్థిక సహాయం

నమస్తే హైదరాబాద్ : బిఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ బాయ్ కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆఫీస్ బాయ్ పిల్లి కృష్ణ కాంత్ శుక్రవారం ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించగా బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొని దహన సంస్కారాల నిమిత్తం 15,000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం చేశారు.ఈ ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి అందజేశారు.అదేవిదంగా బాధిత వారి కుటుంబానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు చందు సతీష్,కిషోర్,పూస కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టికోణం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



నమస్తే హైదరాబాద్ : ఒకే దేశం,ఒకే ఎన్నిక ద్వార అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఈ అంశం పై శుక్రవారం బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ సభ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఒకే దేశం,ఒకే ఎన్నిక బిజెపి దృష్టికోణం-భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల పై నిర్వహించిన కార్యశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఒకే ఎన్నిక వల్ల సంపద,వ్యయ నియంత్రణ,ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుందని తెలిపారు.శాశ్వత అభివృద్ధి, ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుందని,తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవ్వకుండా ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు%-%నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుందని,సిబ్బంది వినియోగం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ,అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం,ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం తగ్గుతుందని అన్నారు.రాజకీయ స్థిరత్వం,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుందని తెలిపారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి లోకసభకు,శాసనసభకు స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్,మండల పరిషత్తు సర్పంచులు,పురపాలిక,నగరపాలిక,మహానగర పాలిక,ఎన్నికలు జరగాలని బీజేపీ 1984 నుండి ఈ ప్రతిపాదన చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వన్ నేషన్,వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్లు రేసు శ్రీనివాస్,షేర్ల అనిల్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,గురుమూర్తి శివకుమార్,రత్నం సతీష్ షా,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,జిల్లా పదాధికారులు,మండల వన్ నేషన్,వన్ ఎలక్షన్ కన్వీనర్,కో కన్వీనర్లు, బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
### వరంగల్ పోలీస్ వ్యవస్థ అట్టర్ ఫ్లాప్
### హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి




నమస్తే హైదరాబాద్ : రంగల్ లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆరోపించారు.హనుమకొండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బీజేపీ వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్,కొలను సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ హన్మకొండలో ఒక ముస్లిం అమ్మాయికి జాబ్ చూపించినందుకు సాయి చరణ్ అనే యువకుడిని వరంగల్ మహా నగరం అంతా తిప్పుకుంటు కర్రలు, బెల్ట్ తో మూకుమ్మడిగా దాడి చేయడం హేయమైన చర్య అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇటీవల చెన్నైలో ఎన్ఐఏ వాళ్లు పట్టుకునే వరకు వరంగల్ నగరంలో బిర్యాని సెంటర్ నడిపే వ్యక్తి ఒక మత సంస్థకు జాతీయ అధ్యక్షుడు వరంగల్ లో ఉన్నాడని తెలియని దుస్థితిలో పోలీసు వ్యవస్థ ఉందన్నారు.దీన్ని చూస్తుంటేనే అర్థం అవుతుంది వరంగల్లో పోలీసు వ్యవస్థ ఎంతా మొద్దు నిద్రలో ఉంది అని అన్నారు.ఎన్ఐఏ వాళ్ళు పట్టుకున్న వ్యక్తిని స్థానిక పోలీసులు వదిలిపెట్టారని చెప్పారు.ఆ వ్యక్తి కూడా మా సంస్థ నిషేధిత జాబితా లేదు కాబట్టి నన్ను వదిలిపెట్టారు అని ప్రకటించాడు.

అంతే తప్ప తన కార్యకలాపాలను ఆపుతానని కానీ తన కార్యకలాపాలు ఈ దేశాన్ని ప్రజలకు ఆటంకంగా ఉన్నాయని కానీ చెప్పలేదని గుర్తు చేశారు.ఇటీవల మరో సంఘటన జరిగిందని హిందూ స్కూల్ బాలికలు టార్గెట్ చేస్తూ పెద్ద డ్రగ్స్ సెక్స్ రాకెట్ ముఠా తయారయ్యిందని,అది పూర్తిగా ముస్లిం యువకులు నడిపిస్తున్న సంస్థ,దానిని పోలీసులు కావాలని వక్రీకరించి మరో ఇద్దరు మహిళలను పెట్టి ఆ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారు.అది ముమ్మాటికి వరంగల్ నగరంలోని హిందూ స్కూల్ బాలికలను టార్గెట్ చేస్తూ వారిని డ్రగ్స్ కు సెక్స్ కు బానిసలుగా ఊబిలోకి దించడానికి ఏర్పడ్డ ముస్లిం సంస్థ అని ఆరోపించారు.అలాంటి ముఠాపై మామూలు కేసులు పెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులని, స్థానిక మంత్రి కొండా సురేఖ అండదండలతోనే వరంగల్ నగరంలో ఒక వర్గం వారు రెచ్చిపోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముస్లిం తీవ్రవాద సంస్థలను నడిపే వారికి పూర్తిగా మంత్రి కొండ సురేఖ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సహకరిస్తున్నారు.కొండా సురేఖ అండ చూసుకొని ఈ ముఠా మరింత రెచ్చిపోతున్నారు వరంగల్లో అని తెలిపారు.ఇంకా గతంలో సాయిబాబా గుడి పూజారి హత్య ముమ్మాటికీ ఈ తీవ్రవాద సంస్థల పనే,అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిందితుడికి వత్తాసు పలికి,ఎలాంటి విచారణ లేకుండా కేసును పక్కదారి పట్టించిందని, బిఆర్ఎస్,కాంగ్రెస్ వల్లే వరంగల్ లో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు.ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయం కోసం నగరాన్ని సర్వ నాశనం చేయడానికి పూనుకున్నారని,ఈ ఘటనలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ఇన్ని ఘటనలు జరిగిన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నేతలు కనీసం స్పందించడం లేదని అన్నారు.ఇంత పెద్ద డ్రగ్స్, సెక్స్ రాకెట్ బయటపడ్డ కుడా కనీసం ఖండించక పోవడం వల్ల వాళ్లపై అనుమానం కలుగుతుందన్నారు. పోలీసులు ఎస్.బి,ఇంటలిజెన్స్ విగ్స్ ఏం పని చేస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు.బీజేపీ నరేంద్ర మోడీ సారధ్యంలో అభివృద్ధి ఎజెండాతో ముందుకు పోతుందని తెలిపారు.కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలు మాత్రం ముస్లిం ఓటు బ్యాంకు కోసం తీవ్రవాద సంస్థల ఎజెండాతో ముందుకు పోతున్నాయని తెలిపారు.బీజేపీ నరేంద్ర మోడీ సారధ్యంలో వరంగల్ నగరాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి చేయడానికి పాటుపడుతుందన్నారు.అందుకోసం స్మార్ట్ సిటీ, హృదయ పథకం,అమృత పథకం,వరల్డ్ హెరిటేజ్ సిటీగా యునెస్కో (ప్రాచీన నగరంగా) గుర్తింపు, ఎయిర్ పోర్టు,జాతీయ రహదారులు,రైల్వే పరిశ్రమలు టెక్స్టైల్ పరిశ్రమలు స్థాపించే పనిలో బీజేపీ ఉందన్నారు.దేశాన్ని నగరాన్ని విచ్చిన్నం చేసే పనిలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్,రత్నం సతీష్ షా,పరకాల బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ

నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించారు.పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి నారాయణరావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి భాస్కర్ రావు మాతృమూర్తి సుభద్ర దేవి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మృతురాలి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



## మనషులంతా సోదర భావంతో ఉండాలన్నదే అన్ని మతాల సారంశం

### మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు
### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలు,పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

**నమస్తే హైదరాబాద్ :** :మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని జామా మసీదు నందు,ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ లోని పద్మావతి గార్డెన్స్ నందు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,

## ఆత్మీయత,మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక

### అన్ని మతాలు చెప్పేది సోదర భావాన్ని పెంపొందించుకోవడమే
### వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్





**నమస్తే హైదరాబాద్ :** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని మస్జీద్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కుల్ల యాకాంతం మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు.అన్ని మతాలు చెప్పేది ఒకటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర,సోదరిమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లె గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి వల్లిభాష,మండల నాయకులు గుంటి కుమారస్వామి,చిన్నాల దేవేందర్,గొలుసుల మహేందర్,మిట్టపల్లి రమేష్,మడిత ప్రశాంత్,గొట్టం చిరంజీవి,ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31 న మహిళా ఉత్సవ,ఉగాది పురస్కారాలు

### స్వర ఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు
### వెల్లడించిన నిర్వాహకురాలు బహుగళ గాయని భువన రాధ,ఇ.బి కుటుంబ రావు

**నమస్తే హైదరాబాద్ :** ఈనెల 31న స్వర ఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా ఉత్సవ,ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు ఎస్ జానకి సేవా రత్న అవార్డు గ్రహీత 2025,బహుగళ గాయని,బెస్ట్ సింగర్ అండ్ యాంకర్ అవార్డు 2024,నారీ రత్న అవార్డు 2025, యాంకర్,సింగర్,ఆర్గనైజర్ భువన రాధ తెలిపారు. హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలోని గుండవరపు హనుమంతరావు హాల్ లో ఈ నెల 31 సోమవారం రోజున పాటల సమాహారం సంచిక 78 లో భాగంగా మహిళా దినోత్సవం,శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా మహిళా ఉత్సవ, ఉగాది పురస్కారాలతో పాటు మావి చిగురు తినగానే సినీ సంగీత లహరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అదేవిదంగా సినీ గేయ రచయితలు,గాయనీ, గాయకులు,ప్రముఖ సినీ నటులు,సంగీత సాహిత్య నాట్య గురువులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.




## వాణిజ్య బ్యాంకులకు ధీటుగా డీసీసీబీలో అన్ని రకాల రుణ సేవలు

### టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

**నమస్తే హైదరాబాద్ :** :డీసీసీబీ ద్వారా వ్యవసాయ రుణాలే కాకుండా ఇతర వాణిజ్య బ్యాంకులకు ధీటుగా అన్ని రకాల రుణ సేవలు అందిస్తున్నామని,డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలిపారు.శుక్రవారం నందనం రైతు సేవా సహకార సంఘం యొక్క 53 వ మహాజన సభలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక,ఆర్థిక సంవత్సరం బ్యాంకు, సొసైటీ యొక్క జమ,ఖర్చు,లాభనష్టాలు, ఆస్తులు, అప్పులను మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామన్నారు.మార్ట్ (సూపర్ మార్కెట్) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం 5 లక్షలు,ఫర్టిలైజర్ ద్వారా 8 లక్షల రూపాయలు,ఇతర వ్యాపారాల ద్వారా సొసైటీకి 8 లక్షల వరకు ఆదాయం వచ్చిందన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి,ఎలెంద్ర,రామచంద్రం,యేసొబు, సంపత్ రావు,కుమార్,బాబు,సీఈఓ సంపత్, తదితరులు పాల్గొన్నారు.





## మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### ఇస్తార్ విందులో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** :రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన%శీ% సందర్భంగా మస్జీద్–ఏ–నూర్ సదర్ సాబ్ మహమ్మద్ హుస్సేన్ ఏర్పాటు చేసిన ఇస్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి విందులో పాల్గొన్నారు. అనంతరం రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో రాయపర్తి మండలం ముఖ్య నాయకులు నంగునూరి అశోక్ కుమార్ ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు అందరితో కలిసి సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఆప్యాయత అనురాగాలతో ఫలహారాలు తినిపించి,సామూహిక విందును పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా విందులు ఏర్పాటు చేసిన నిర్వాహకులను సన్మానించి,అభినందనలు తెలిపారు.అనంతరం ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని సౌధాన్ని సత్యం న్యాయం ధర్మం అనే పునాదుల మీద నిర్మింపచేసుకునేందుకు ఉపయోగపడే సాదనమే ఉపవాస వ్రతమని అన్నారు.మత సామరస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని,మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.త్వరలో రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు,ముస్లిం సోదరులు,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





## అంతర్ రాష్ట్ర చెడ్డి గ్యాంగ్ దొంగల ముఠా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కాజీపేట పోలీస్ స్టేషన్ ప్రజలకు సీఐ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ నగరంలో చెడ్డి గ్యాంగ్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తుందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటి నుంచి బయటికి వెళ్లేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనిపించకుండా డోర్ కర్టెన్‌లను వేయాలని,గేటుకు తాళం లోపలివైపు నుండి వేసి జాగ్రత్త వహించాలని చెప్పారు.ఇంట్లో పగలు,రాత్రి చిన్న విద్యుత్ బల్బు వెలిగేలా ఏర్పాటు చేయాలని సూచించారు.ఇళ్లు, పరిసరాలు,లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 డయల్ ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

### బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు

### ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు

### జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి

### మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం

### రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు,కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని,మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు.వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి.ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు.వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు.నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు,హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు.వరంగల్,కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి,యశస్విని రెడ్డి,దొంతి మాధవరెడ్డి,కేఆర్ నాగరాజు, మురళీనాయక్,రామచంద్ర నాయక్,రేవూరి ప్రకాష్‌రెడ్డి,గండ్ర సత్యనారాయణ,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,వరంగల్ మేయర్ గుండు సుధారాణి,మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్,ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్,ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య,షేక్ రిజ్వాన్ బాషా,దివాకర టిఎస్, అద్వైత్ కుమార్,రాహుల్ శర్మ,జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జామ్ హాల్‌లో కొడుకు.. బయట తండ్రి.. కట్ చేస్తే కటకటాలపాలైన ఇద్దరూ!

తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. టెన్త్ పరీక్షల్లో ఈసారి రోజుకో చిత్రం చోటు చేసుకుంటుంది. ఇప్పటికే నకిరేకల్, మంచిర్యాల జిల్లాలలో పరీక్ష పేపర్ల మార్పుతో పాటు విద్యార్థుల మాల్ ప్రాక్టీస్ ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే తాజాగా కామారెడ్డి జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటన మరో టైపు. దీంతో తండ్రి కొడుకులను పోలీసులు అరెస్ట్ చేశారు.టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్‌లో ఈ ఘటన జరిగింది. పరీక్ష రాసినందుకు వచ్చిన విద్యార్థి ఇన్విజిలేటర్ క్వశ్చన్ పేపర్ ఇవ్వగానే ఒక తెల్ల పేపర్ మీద పశ్నలు మొత్తం రాసి బయట ఉన్న తన తండ్రికి కిటికీ ద్వారా విసిరాడు. ఆ క్వశ్చన్స్‌కు సంబంధించిన జవాబులను పేపర్ మీద రాసి తండ్రి కుమారుడికి హెల్ప్ చేశాడు. ఇది గమనించిన స్వాడ్ టీమ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకున్న పోలీసులు ఈ వ్యవహారంలో తండ్రి కొడుకులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. వీరితోపాటు మరో నలుగురిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీక్‌కు సంబంధించిన వ్యవహారంలో ఆరుగురుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నకిరేకల్‌లో టెన్త్ పేపర్ లీక్ కి సంబంధించిన వ్యవహారంలో ఏ స్థాయిలో దుమారం జరిగిందో తెలిసిందే. టెన్త్ క్లాస్ విద్యార్థిని పరీక్ష రాస్తున్న టైమ్‌లో కిటికీలో నుండి కొందరు అగంతకులు బలవంతంగా విద్యార్థిని దగ్గర క్వశ్చన్ పేపర్ ఫోటో తీసుకుని దాన్ని ఇతరులకు పంపించారు. దీంతో ఆ విద్యార్థిని సైతం పోలీసులు తప్పుపట్టారు. వెంటనే విద్యార్థిని డిబార్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. దీంతో సదర విద్యార్థి హైకోర్టులో ఆశ్రయించింది. తనకు సంబంధం లేని వ్యవహారంలో డిబార్ చేయడం వల్ల తనకు నష్టం కలిగిందని ఆరోపిస్తూ హై కోర్ట్ లో ఝూన్సీ పిటిషన్ దాఖలు చేసింది. త్వరలోనే ఈ పిటిషన్‌పై హై కోర్ట్ విచారణ జరపనుంది.

## అన్ని మతాలకు సమప్రాధాన్యత కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**నమస్తే హైదరాబాద్ :** :పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.శుక్రవారం రంజాన్ మాసం సందర్భంగా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ రోడ్డులోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ లో రఘునాథపల్లి,లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్బంగా నియోజకవర్గ,రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు.ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్ధించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంలో అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తోందని,అందులో భాగంగానే నేడు రఘునాథపల్లి,లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,ముస్లిం మత పెద్దలు,నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.






## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఏ ఎం సి చైర్మన్



**నమస్తే హైదరాబాద్ :**
తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, నాగాయపల్లి తండా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గెలిచిన నాటినుండి నేటి వరకు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాగయపల్లి తాజా మాజి ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహులు, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, గడ్డమీది నిఖిల్ గౌడ్, , పిన్ రెడ్డి నర్సింహా రెడ్డి, కొత్త సత్తిరెడ్డి, పోచయ్య గౌడ్,భూపాల్ రెడ్డి, ఆగభూషి, మోత్కుపల్లి రవి ,నరేందర్ నాయక్, కృష్ణారెడ్డి, మోహన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# నిలిపివేసిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి.



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ దేశ్య నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు ఉన్న డబుల్ లైన్ బీటీ రోడ్డు పనులు దత్తాయపల్లి వరకు వన్వే రోడ్డు ఉండడం వల్ల యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలు వచ్చే భక్తులకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వన్ వే రోడ్డు కూడా భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ వల్ల రోడ్డు మధ్యలో గుంతలు గుంతలు పడి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు కొక్కొండ లింగయ్య గౌడ్, గడ్డమీది నరసింహ, తుటి వెంకటేశం ,ఆవుల కలమ్మ, గుండెబోయిన వెంకటేశం, కోట నాగరాజు, భూక్య లక్ష్మి, కృష్ణమూర్తి, సంధ్యారాణి పాల్గొన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు..

## ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎం పి



నమస్తే హైదరాబాద్ : రంజాన్ వేడుకలలో భాగంగా భువనగిరి వై యస్ ఆర్ గార్డెన్స్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,కలెక్టర్ హనుమంత రావు , ఆర్డీవో క్రిష్ణా రెడ్డి , పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ గారిని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

## గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున పోలీస్ ఏర్పాటు చేయాలని కోరారు-పల్లగొర్ల మోదీరాందేవ్

నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ గారిని డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ %ంఎ,ర్%,బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హోటల్ స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ సమావేశంలో %దీ్రా% రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి



వెంకటేష్,ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఏ ఎం సి చైర్మన్



నమస్తే హైదరాబాద్ :
తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, నాగాయపల్లి తండా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గెలిచిన నాటినుండి నేటి వరకు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాగయపల్లి తాజా మాజి ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహులు, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, గడ్డమీది నిఖిల్ గౌడ్, , పిన్ రెడ్డి నర్సింహా రెడ్డి, కొత్త సత్తిరెడ్డి, పోచయ్య గౌడ్,భూపాల్ రెడ్డి, ఆగభూషి, మోత్కుపల్లి రవి ,నరేందర్ నాయక్, కృష్ణారెడ్డి, మోహన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి...

## వీధికుక్కల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టాలి

## లిఏప్రిల్ 1నుండి GMPS ఆధ్వర్యంలో నిరసనలు...

## -యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు





నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకందారుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని,వీధికుక్కల నియంత్రణకు సత్వర చర్యలు చేపట్టాలని కోరుతూ %+వీూా% యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1నుండి మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు %+వీూా% ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో దయ్యాల నర్సిహ్మ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీధికుక్కల నియంత్రణకు మున్సిపల్,పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గడిచిన మూడు నెలల్లో జిల్లావ్యాప్తంగా 5 మండలాలు 8 గ్రామాల్లో సుమారు 150 గొర్రెలు,60 పిల్లలను వీధికుక్కలు చంపివేయగా వృత్తిదారులు ?18లక్షల రూపాయలు ఆర్థికంగా నష్టపోయారని గుర్తు చేశారు.వీరికి ప్రభుత్వాల నుండి ఎటువంటి నష్ట పరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్,రాష్ట్రంలో నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ పథకాలకు ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ఉచిత గొర్రెల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.గొర్రెల దొంగతనాలు అరికట్టేందుకు రాత్రిపూట పోలీసు గస్తీ,సిసి కెమెరాల సంఖ్యను పెంచాలని కోరారు.వృత్తిరీత్యా చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,కొత్త జిల్లాల ప్రాతిపదికన యూనియన్ ఏర్పాటు చేసి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ ఒకటి నుండి ఐదవ తేదీ వరకు మునిసిపల్ / గ్రామపంచాయతీ కార్యాలయం ముందు %+వీూా% ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాలలో వృత్తిదారులు,గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా యూనియన్ డైరెక్టర్ బండారు నర్సహ్మ,అధ్యక్షుడు దయ్యాల నర్సింహ,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,కొండె శ్రీశైలం, తెల్జూరి మల్లేష్,క్యాసాని నవీన్,దేవునూరి బాలయ్య,చలమంద రాజు,నారి వెంకటేశం పాల్గొన్నారు.

# ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రఘునాథరాజు




నమస్తే హైదరాబాద్ :
మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు హిందూ ముస్లిం సోదరులకు ఉగాది ,రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునాథరాజు మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా వచ్చే ఉగాది ,రంజాన్ పండుగలు కలిసి రావడం శుభ పరిణామం అని అన్నారు హిందూ ముస్లింలు కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుల మతాల తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు ,గౌరవం ఇస్తుందని తెలియజేసినారు.

# సినిమా




# ఉగాది రోజున ఆదిత్య 369 రీ-రిలీజ్ ఫంక్షన్..

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369 4%ఖ% డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణ తో సహా చిత్రంలోని నటీ నటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్.ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ గారు రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన "ఆదిత్య 369" చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ-రిలీజ్ చేస్తున్నాం అన్నారు. బాలకృష్ణ హీరోగా నటించిన ఆల్ టైమ్ కల్ట్ క్లాసిక్ సినిమా ఆదిత్య 369. ఈ చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా.. సైన్స్ ఫిక్షన్ ఫాంటసీ జానర్ లో ఈ మూవీని రూపొందించారు. ఇందులో మోహిని హీరోయిన్ గా నటించగా.. ఇళయరాజా మ్యూజిక్ అందించారు. 1991లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించడమే కాకుండా కాసుల వర్షం కురిపించింది. అంతేకాకుండా రెండు నంది అవార్డులను సొంతం చేసుకుంది.



# కొలెస్ట్రాల్ నియంత్రణ కోసం టాప్ బెస్ట్ గ్రీన్ ఫుడ్స్..!



ఆరోగ్యకరమైన జీవనశైలికి గ్రీన్ ఫుడ్స్ చాలా ముఖ్యం. అవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతూ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ద్రాక్ష, బ్రోకలీ, ఆకుకూరలు, క్యాబేజీ వంటి గ్రీన్ ఫుడ్స్ రోజువారీ ఆహారంలో చేర్చితే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది.ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో హైడ్రాక్సీసిన్నమేట్స్ అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి. ద్రాక్షను ప్రతి రోజు ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సంబంధిత రోగాలు తగ్గించే అవకాశం ఉంటుంది. గుండె సమస్యల్ని తగ్గించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ద్రాక్ష చాలా ముఖ్యమైన ఆహారం. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కూడా గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కాబట్టి ద్రాక్షను స్నాక్స్ రూపంలో లేదా జ్యూస్‌గా తీసుకోవడం మంచిది.బ్రోకలీ ఒక పోషక విలువలతో నిండిన కూరగాయ. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రోకలీలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బ్రోకలీని క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె రోగాలు తగ్గిపోతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే శక్తివంతమైన ఆహారం. సలాడ్‌గా లేదా పులుసులో బ్రోకలీని వాడితే ఆరోగ్యానికి మేలు.అవకాడోలో మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది శరీరానికి మంచి కొవ్వుగా పరిగణించబడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూడడంలో సహాయపడుతుంది. అలాగే అవకాడోలో విటమిన్ %జు%, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అవకాడోను సలాడ్‌లలో, స్మూతీలలో వాడుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కీర, పాలకూర, పొన్నగంటి వంటి ఆకుకూరల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఈ ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకుకూరలు రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అలాగే ఆకుకూరల్లో విటమిన్ %ఖ%, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రోజూ ఆకుకూరలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడుతుంది.క్యాబేజీ కూడా కొలెస్ట్రాల్ తగ్గించే అద్భుతమైన ఆహారం. క్యాబేజీలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోస్టెరాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెకు మేలు చేస్తాయి. క్యాబేజీని కూరగాయల రూపంలో లేదా సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజూ క్యాబేజీని ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు.ద్రాక్ష, బ్రోకలీ, అవోకాడో, ఆకుకూరలు, క్యాబేజీతో పాటు మరికొన్ని ఆకుపచ్చ ఆహారాలు కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ముల్లంగి ఆకులు, చింతచిగురు, గోంగూర వంటి ఆకుకూరలు కూడా ఆరోగ్యకరమైనవి. ఈ ఆకుపచ్చ ఆహారాలు శరీరానికి మంచి పోషకాలను అందించి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

# పెట్టుబడిదారులకు అలెర్ట్.. ఆ స్కీమ్ నిలిపేస్తున్నట్లు కేంద్రం ప్రకటన..!



దీర్ఘకాలంలో బంగారం దిగుమతిపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు ఉత్పాదక ప్రయోజనాల కోసం దాని వినియోగాన్ని సులభతరం చేయడానికి దేశంలోని గృహాలు, సంస్థల వద్ద ఉన్న బంగారాన్ని సమీకరించడం కోసం సెప్టెంబర్ 15, 2015న గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌ను ప్రకటించింది. సాధారణంగా జీఎంఎస్ 3 భాగాలను కలిగి ఉంటుంది. స్వల్పకాలిక బ్యాంక్ డిపాజిట్ (1-3 సంవత్సరాలు), మధ్యకాలిక ప్రభుత్వ డిపాజిట్ (5-7 సంవత్సరాలు), దీర్ఘకాలిక ప్రభుత్వ డిపాజిట్ (12-15 సంవత్సరాలు)గా విభజించారు.గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ పనితీరు, మారుతున్న మార్కెట్ పరిస్థితుల పరిశీలన ఆధారంగా మార్చి 26, 2025 నుంచి జీఎంఎస్‌కు సంబంధించిన మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ గవర్నమెంట్ డిపాజిట్ భాగాలను నిలిపివేయాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. జీఎంఎస్ కింద బ్యాంకులు అందించే స్వల్పకాలిక బ్యాంక్ డిపాజిట్లు ఆయా బ్యాంకుల అభీష్టానుసారం కొనసాగుతాయని పేర్కొంది. అయితే ఈ స్కీమ్ అమలు విషయంలో రిజర్వ్ బ్యాంక్‌ను సంబంధించిన వివరణాత్మక మార్గదర్శకాలు అనుసరించాల్సి ఉంటుంది. మార్చి 26, 2025 నుంచి జీఎంఎస్‌కు సంబంధించిన ఎంఎల్‌టీజీడీ భాగాల కింద నియమించబడిన కలెక్షన్ అండ్ ప్యూరిటీ టెస్టింగ్ సెంటర్ (సీపీటీసీ) లేదా జీఎంఎస్ మొబిలైజేషన్, కలెక్షన్ అండ్ టెస్టింగ్ ఏజెంట్ (జీఎంసీటీఏ) లేదా నియమించిన బ్యాంక్ శాఖల్లో టెండర్ చేసిన ఏవైనా బంగారు డిపాజిట్లు అంగీకరించమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

అయితే ఎంఎల్‌టీజీడీ కింద ఉన్న డిపాజిట్లు జీఎంఎస్‌కు సంబంధించిన ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం రిడెంప్షన్ వరకు కొనసాగుతాయి. నవంబర్ 2024 వరకు మొత్తం 31,164 కిలోల బంగారంలో స్వల్పకాలిక బంగారు నిక్షేపాలు 7,509 కిలోలు, మధ్యకాలిక బంగారు నిక్షేపాలు 9,728 కిలోలు, దీర్ఘకాలిక బంగారు నిక్షేపాలు 13,926 కిలోలు ఉన్నాయి. జీఎంఎస్‌లో దాదాపు 5,693 మంది డిపాజిటర్లు పాల్గొన్నారు. జనవరి 1, 2024న 10 గ్రాములకు రూ.63,920గా ఉన్న బంగారం ధరలు ప్రస్తుతం 41.5 శాతం పెరిగి రూ.90,450కి చేరుకుంది.

# చెన్నైపై కోహ్లీ భారీ రికార్డ్.. చెపాక్‌లోనే నంబర్-1 ప్లేయర్..



అంతర్జాతీయ క్రికెట్ అయినా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ అయినా, పరుగులు సాధించే విషయానికి వస్తే, విరాట్ కోహ్లీ ఏ అవకాశాన్ని వదులుకోడు. ఇప్పటికే ఎన్నో పెద్ద రికార్డులు తన పేరిట నమోదు చేసుకున్న కోహ్లీ.. ఇప్పుడు ఐపీఎల్‌లో కూడా ప్రతి మ్యాచ్‌తో ఏదో ఒక విజయాన్ని సాధిస్తున్నాడు. ఇది %ఖూా% 2025 మొదటి మ్యాచ్‌లో జరిగింది. రెండవ మ్యాచ్‌లో కూడా కోహ్లీ ఒక ప్రత్యేక రికార్డును సృష్టించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ బ్యాట్ బాగా రాణించలేదు. కానీ, ఈ ఫ్రాంచైజీపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.మార్చి 28, శుక్రవారం నాడు, చెన్నై వర్సెస్ బెంగళూరు ఐపీఎల్ 2025లో భాగంగా 8వ మ్యాచ్‌లో ఒకదానికొకటి తలపడ్డాయి. ఈ మ్యాచ్ చెన్నై హోమ్ గ్రౌండ్ చేపాక్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో బెంగళూరు మొదట బ్యాటింగ్‌కు దిగింది. మరోసారి ఫిల్ సాల్ట్ ఆ జట్టుకు తుఫాను ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, ఈసారి విరాట్ కోహ్లీ పరుగులు సాధించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. అతను మొదటి మ్యాచ్ లాగా పూర్తిగా లయలో కనిపించలేదు.అయినప్పటికీ, విరాట్ కోహ్లీ తన పేరు మీద ఒక ప్రత్యేక రికార్డును సృష్టించాడు. ఈ మ్యాచ్‌కు ముందు, చెన్నైపై అత్యధిక పరుగులు చేసిన రికార్డు సృష్టించడానికి కోహ్లీకి కేవలం 5 పరుగులు మాత్రమే అవసరం. ప్రారంభంలో అతని బ్యాట్ నుంచి భారీ షాట్ బయటకు రాకపోవడంతో కోహ్లీ ఇక్కడికి చేరుకోవడానికి కొంచెం వేచి ఉండాల్సి వచ్చింది.ఆ తర్వాత 5వ ఓవర్లో కోహ్లీ ఒక పరుగు తీసుకుని 5 పరుగుల స్కోరును చేరుకున్నాడు. దీనికి అతను 11 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ, దీనితో అతను చెన్నైపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. కోహ్లీ కంటే ముందు, ఈ రికార్డు 1057 పరుగులు చేసిన లెజెండరీ ఓపెనర్ శిఖర్ ధావన్ పేరిట ఉంది. అయితే, ఈసారి కోహ్లీ చెన్నై బౌలర్లపై పూర్తిగా దాడి చేయలేకపోయాడు. బెంగళూరు స్టార్ ఓపెనర్‌ను 13వ ఓవర్‌లో నూర్ అహ్మద్ పెవిలియన్‌కు వెనక్కి పంపాడు. కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేశాడు. తద్వారా చెన్నైపై అతని మొత్తం పరుగులు 1084కు చేరుకున్నాయి. అయితే, ఇది ఉన్నప్పటికీ, చెపాక్ స్టేడియంలో కోహ్లీ రికార్డు ప్రత్యేకంగా ఏమీ లేదు. ఈ మైదానంలో కోహ్లీ 14 ఇన్నింగ్స్‌లలో 414 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మైదానంలో అతని సగటు 29.50 మాత్రమే. అతని స్ట్రైక్ రేట్ 110.40గా నిలిచింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..